www.vastavam.in
# వాస్తవం.ఇన్
డిజిటల్ పత్రిక
ఎడిటర్: దండుగుల శ్రీనివాస్
News you can trust
| శుక్రవారం | 18-07-2025 |



## ఇక్కడ ముప్పేటదాడి..అక్కడ బిజీబిజీ!

మీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి.. ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటు

రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు.. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన సీఎం రేవంత్



# కేటీఆర్‌ను క్లైమాక్స్‌లో అరెస్టు చేస్తే.. రేవంత్ సినిమా అట్టర్ ఫ్లాపే..!

### విచారణల పేరుతో కాలయాపనపై విసిగిపోయిన జనం..

### ఇదే పంథాను అనుసరిస్తే సీఎం మాటలపై నమ్మకం ఉండదు..!

(దండుగుల శ్రీనివాస్)

విచారణల పేరుతో రేవంత్‌రెడ్డి సర్కార్ సీరియల్ కన్నా ఘోరంగా సాగదీస్తూ వస్తోంది. ఇగో రేపు ఇగో మాపు.. అరెస్టు ఖాయం.. అనేలా ప్రవర్తిస్తున్న సర్కార్, ఆ తరువాత కొద్ది రోజులు ఈ కేసులను కోల్డ్ స్టోరేజీల్లో పెట్టేస్తుంది. చూసీ చూసీ జనానికి విసుగొచ్చేసింది. మా బాధలు మాకుంటే.. మీ రాజకీయాలు మీకా..? అవినీతి జరిగిందంటున్నవు కదా.. అరెస్ట్ చేస్తే అయిపోద్ది కదా..? జనమే కాదు ఈ ముచ్చటను కాంగ్రెస్ శ్రేణులు కూడా గట్టిగానే అనుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో రేవంతు తన మనసులో మాట బయటపెట్టుకున్నాడు. ఇప్పట్ల అరెస్టులు లేవు గిరస్టులు లేవన్నడు. సినిమాలో విలన్‌లను క్లైమాక్స్‌లోనే కదా అరెస్టు చేసేది..? అని హింట్ కూడా ఇచ్చిండు మీడియాతో పిచ్చాపాటి మాట్లాడుతూ. అంటే ఇంకా మూడేండ్ల పాటు సినిమా ఉంటుందన్నమాట. అసలు ఇది సినిమా కాదు చక్రవాకం కన్నా ముదిరిపోయిన జీడిపాకమన్నమాట. సీఎం మాటలు అవే సూచిస్తున్నాయి. ఎన్నికలకు ముందు.. అంటే రెండేండ్ల తరువాత తాపీగా అరెస్టుల చేస్తారని సీఎం భావన. టాకీసుల్లో నడిచే సినిమాల్లో విలన్లను క్లైమాక్స్‌లో అరెస్టు చేస్తే రక్తి కడుతుందేమో గానీ.. ఇక్కడ రేవంత్ సినిమా టాకీసులో అదే పని చేస్తే మాత్రం అట్టర్ ఫ్లాప్ అయి కూర్చుంటుంది. జాగ్రత్త..!? ఇది నేనంటున్న ముచ్చట కాదు. మీవోళ్లే. వాళ్లతో పాటు జనం కూడా. జనం ఒక్కసారిగా నమ్మకం కోల్పోతే ఇక మళ్లీ నమ్మించాలంటే చాల కష్టం సారు. ఇప్పటికే మన పట్ల జనానికి అంతంత మాత్రంగానే ఉంది గురి. ఇప్పుడు మరింత గ్యాప్ అవసరమా..?



## అక్కతో పెట్టుకుంటే అంతేమరి! జనాభా లెక్కల్లో పేరుండదు!!

(దండుగుల శ్రీనివాస్)

విజయశాంతి సిన్మా ఉండె. కర్తవ్యం దాని పేరు. దాంట్ల విలనీగాడికి కోపమొస్తే చాలు ఓ ఊతపదం దవిలాగు వదిలెటోడు. అదప్పట్ల బాగా పేమస్. ఆడి జీవితంపై నాకు విరక్తి కలిగింది.... గిదీ గా దవిలాగు.

కవితక్కంటే మజాకా? అక్కతో పెట్టుకుంటే అంతేమరి. జనాభా లెక్కల్లోంచి పేరు గల్లంతైతది. మొన్నటి దాకా పింక్ బుక్కులో మీ పేర్లు ఎక్కుతున్నయ్ బిడ్డా..! మేం అధికారంలకి రాంగనే మీ అంతు చూస్తానని వార్నింగ్ ఇచ్చినా మారుతలేరు. సన్నాసులు. పోయేకాలం. మన మేం చేస్తం. నేను కొంచెం రౌడీ టైపు .. అని నోరిడిసి మరీ చెప్పినా కూడా చెవు మీద పేను పారాడినట్టు కూడా లేదు ఎధవలకు. పోయేకాలం కాక ఇంకేంది? సరేరా బై. ఈ సుత్తంతా ఎందుకు? అసలు ఏందీ సంగతి? ఏం చెప్తామనుకుంటున్నవ్? సుత్తిలేకుండా చెప్పు... పనేం లేదనుకుంటున్నవా? అర్రే.. అంత గుస్స చేస్తే ఎట్లనే? మీకూ అక్క లెక్కనే కోపమొస్తుంది. ఇగ చెప్తా చదువుర్రి.

ఇయ్యాల ప్రెస్‌మీట్ పెట్టింది అక్క. సీఎంను తుక్కుతుక్కు తిట్టింది. రాజీనామా చెయ్యాలంటే చెయ్యాలె అని డిమాండ్ చేసింది. అదంతా బనకచర్ల ముచ్చట తియ్. మల్లా చెప్పుకుందం దాని గురించి. ఆఖర్న నా అసోంటి కొంటె ఇలేకరిగాడొకడు అడిగిండు అక్కను. గా.. తీన్మార్ మల్ల... ఇంకా అడుగుడే ఖతం



గాలే. కస్సున ఒంటికాలి మీద లేచినంత పన్జేసింది అక్క. ఆడెవడు..? అన్నది. ఆన్ని ఎప్పుడో జనాభా లెక్కలకెంచి తీసేసినా..! అని బదులిచ్చింది. నోరు తెరిచి బీరిపోయి చూస్తుండిపోయిండుగా కొంటె ఇలేకరి. అక్కను ఏదో అడిగి తిప్పలుపెడుదామంటే.. తనకే షాకిచ్చిందిలే..! అని అనుకున్నడు. ఇప్పుడు పింక్ బుక్కు లేదు అక్క దగ్గర. ఆ బుక్కు అన్నకే ఇచ్చినట్టుంది. అండ్ల అన్న ఎక్కిచ్చిన పేర్లున్నయి. మరి అక్క ఎక్కిచ్చిన పేర్లు దాంట్లకెల్లి తీసేసింది. ఒకయ్యాళ్ల ఆకుపచ్చ బుక్కుల ఎక్కిస్తది కావొచ్చు. జాగృతి కండువా గుర్తు గదే కదా.



## తండ్రిని గాబరా పెడుతున్న గారాల బిడ్డే..!

### కవిత కన్నా ఆ షర్మిలే చాలా బెటర్..!!



**వేరు కుంపటి పెట్టి సాధించేదేమీ లేదు. కానీ తండ్రిని మాత్రం సాధిస్తున్నది. గారాల బిడ్డెను గుండెలపై పెట్టుకుని పెంచితే ఆ పాదాలే ఇప్పుడు గుండెలపై ఆ తండ్రిని తంతున్నాయి. ఇప్పుడు ఇదే టాపిక్ సోషల్ మీడియాలో. గత కొన్ని రోజులుగా కవిత దూకుడు నిర్ణయాలు, ఆలోచనలు, కార్యక్రమాలు బీఆరెస్ పార్టీని ఇరుకున పెడుతున్నాయి. ఇబ్బందుల పాలు చేస్తున్నాయి.**

(దండుగుల శ్రీనివాస్)

ఓ వైపు కేసీఆర్‌కు ఆరోగ్యం బాగాలేదు. బయటకు రాని పరిస్థితి. ప్రశాంతంగా ఫామ్‌హౌజ్ లో సేదతీరని దుస్థితి. దీనికి ప్రధాన కారణం సొంత బిడ్డె కావడం దురదృష్టకరం. కనీసం ఆయన కలలో కూడా ఇప్పుడూ ఇలా జరుగుతుందని ఊహించి ఉండరు. కొడుకును సీఎం చేయాలనుకున్నాడు. అందుకనుగుణంగానే పావులు కదుపుతున్నాడు. ఓడిపోయి జనం బతికిపోయారు గానీ, ఇప్పటికే కేటీఆర్‌ను సీఎం చేసినా చేసి ఉండేవాడే. ఇప్పటికైనా మించిపోయింది లేదు. రానున్న రోజుల్లో కొడుకు పట్టాభిషేకం చేసి మరీ రాజకీయ జీవితానికి గుడ్‌బై చెప్పాలని యోచిస్తున్న పెద్దాయనకు బిడ్డె రూపంలో ఆటంకం వచ్చిపడింది. అది ఆషామాషీ ఆటంకం కాదు. తండ్రికే జై కొడుతుంది. కానీ ఆయనకు ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలే చేస్తుంది. బీఆరెస్ గొడుగు కిందనే ఉన్నా అంటుంది.. ఆ పార్టీ ముడ్డి కిందకే నీళ్లు తెచ్చేలా మాట్లాడుతుంది. ఆ దెయ్యం అన్నైతే కాదంటుంది.. టీవీల ఇంటర్వ్యూలలో తానే సీఎం.. ఏం తప్పేం ఉంది అని మనసులో మాట బయటపెడుతున్నది. రోజుకో రకంగా ఆమె చేస్తున్న చేష్టలు, మాట్లాడుతున్న మాటలు ఆ తండ్రిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ క్రమంలో గా షర్మిలే ఈమె కన్నా వంద రెట్లు నయం.. తండ్రిని బాధపెట్టే పని ఏనాడు చేయలే అని పోల్చి చూస్తున్నారు. పోలిక పెడుతున్నారు. కేసీఆర్‌పై సానుభూతి చూపుతున్నారు. షర్మిల అన్నకోసం పాదయాత్ర చేసింది. అన్న కాపాడుకోలేకపోయాడని, పట్టించుకోక ఆత్మగౌరవం దెబ్బతీశాడు కనుకే ఆమె బయటకు వచ్చి పార్టీ పెట్టే ఆలోచన చేసిందే తప్ప.. కవితలా అధికారం పోగానే సీఎం కుర్చీకే ఎసరు పెట్టేద్దామనే ఆలోచనతో కాదనే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. తండ్రిని ఇబ్బంది పెట్టడం, అన్నకు అన్నింటా అడ్డుతగలడమే ఇప్పుడు కవిత ముందున్న తక్షణ కర్తవ్యం. కాదంటారా..?



## కేసీఆర్ పాపాల పాలనలో ఇదో రాక్షసక్రీడ..!

### ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్

ఈ నెల 24 విచారణకు హాజరు కావాలని సిట్ నోటీసు


వాస్తవం, హైదరాబాద్:

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ లో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు బండి సంజయ్ అంగీకరించారు. అదేరోజు పీఆర్వో మధు, పీఏ ప్రవీణ్ ల స్టేట్ మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు. గురువారం కేంద్ర మంత్రి నివాసానికి వచ్చిన సిట్ అధికారులు నోటీసులందించారు. కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేశారు. కాగా.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది. తాజా బండి సంజయ్ స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయనుంది.

## ఆరడుగులుంటాడు... పిచ్చివాగుడు వాగుతాడు..!

### ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

- పసలేని వాదనలతో ప్రజలను తప్పదోవ పట్టించే చర్యలు
- అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కెసిఆర్ రావాలి
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ



వాస్తవం, హైదరాబాద్:

హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలే దని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నారని మండిపడ్డారు. సిఎంల భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కన ట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగో లు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలా పనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు.